అతిథి అధ్యాపకులకై ఇంటర్వ్యూలకు హాజరుకండి

అభ్యర్థులకు ప్రిన్సిపాల్ ప్రవీణ సూచన

సంగారెడ్డి టౌన్, డిసెంబరు 24, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాల (ఎ)లో ఆయా సబ్జెక్టులను బోధించేందుకు అతిథి అధ్యాపకులు అవసరమని, అందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, కంప్యూటర్ సైన్ బోధించేందుకు ఇద్దరు చొప్పున, పొలిటికల్ సైన్స్, కామర్స్, బాటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, గణితం బోధించేందుకు ప్రతి సబ్జెకుకు ముగ్గురు చొప్పు ఉపాధ్యాయులు అవసరమన్నారు. అభ్యర్థులు పిజిలో 55 శాతం మార్కులు, నీట్, స్లేట్, పిహెచ్‌డి కల్గిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒరిజినల్ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ పత్రాలతో ఈ నెల 27న తారా కళాశాలకు ఉదయం 10 గంటలకు చేరుకుని ఇంటర్వ్యూలలో పాల్గొనాలని ప్రిన్సిపాల్ ప్రవీణ్ పేర్కొన్నారు.

మంత్రి హరీష్‌రావుకు జడ్పీటిసి క్రిస్మస్ శుభాకాంక్షలు

పూల బొకేను అందిస్తున్న దృశ్యం

న్యాల్‌కల్, డిసెంబరు 24, ప్రభాతవార్త: ఆదివారం ఆనందోత్సవాలతో అందరితో కలిసి జరుపుకునే క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం మండల జడ్పీటిసి స్వప్న భాస్కర్ మంత్రి హరీష్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు. హైద్రాబాద్‌లోని మంత్రి నివాసానికి చేరుకున్న స్వప్న మంత్రికి పూల బొకేను అందచేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని కొనసాగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి ఆరా తీశారని బిఆర్ఎస్ నాయకులు బోడ భాస్కర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, మొగుడంపల్లి జడ్పీటిసి సభ్యురాలు అరుణ మోహన్‌రెడ్డి, నాయకులు బోడ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు క్రిస్మస్ పండుగ

చర్చిలు ముస్తాబు

న్యాల్‌కల్, డిసెంబరు 24, ప్రభాతవార్త

అందరూ ఒకరి పట్ల మరొకరు ప్రేమానురాగాలు కలిగి ఉండాలని, ద్వేషాన్ని విడనాడాలని ఆ ప్రభువు వాక్కు పలికాడు. క్రిస్టమస్ క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ. ఏసు ప్రభువు పుట్టిన రోజునే క్రైస్తవులు క్రిస్టమస్‌గా అతి భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటూ ఉంటారు. ఈ నెల 25న జరుపుకునే 'క్రిస్టమస్' పర్వదినాన్ని పురస్కరించుకుని "ప్రభాతవార్త" అందిస్తున్న ప్రత్యేక కథనం... "అపోస్తులుల" కార్యాల గ్రంథం ఆధారంగా...ఆ దేశంలో (బెత్లహేమ్(రొట్టెల గ్రామం) పాపం చేసిన వారిని రాళ్లతో కొట్టి చంపడం ఒక దారుణమైన ఆచారం. 2 వేల సంవత్సరాల క్రితం ఆ సమాజ నిరాపేక్షకు గురైన ఓ అభాగ్యురాలిని రాళ్లతో కొట్టి చంపేందుకు అందరూ సిద్ధంగా ఉన్నారు. అప్పుడే ఓ ఆజానుబాహుడు (ఏసు ప్రభు వు) వచ్చి "మీలో పాపం చేయని వారెవరు', పాపం చేయని వారు ఉంటే వారే ముందుగా రాయి విసరాలని పేర్కొనడంతో అక్కడున్న వారందరూ తమ చేతిలోని రాళ్లను పక్కకు విసిరేసి ఆ వ్యక్తి పట్ల ప్రేమతో చూస్తూ ఉండిపోయారు. అప్పుడు ఆ వ్యక్తి "పాపం చేసిన వారిని" శిక్షించడం కాదు పాపమే ముగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏసు ప్రభువు జన్మించినప్పుడు ఆకాశంలో ఓ నక్షత్రం వెలసింది. ఆ నక్షత్రాన్ని అనుసరించి వెళ్లగా బాలయేసును దర్శించిన 3 జ్ఞానులు పరమానందం పొంది 3కానుకలైన బంగారం, బోళం, పరిమళ సాంబ్రాణిలను అందించారు. బంగారం క్రీస్తు ప్రభువు పరిశుద్ధతకు, బోళం పవిత్రతకు, పరిమళ సాంబ్రాణి ఆరాధనకు సూచనగా పేర్కొన్నారు. అహంకారంతో అవమానం, వినయ విదేయతలతో జ్ఞానం కలుగుతుందని ప్రభువు వివరించారు. నీ పొరుగువాడిని ప్రేమించు అని యేసు బోధన చేశారు. ప్రేమతత్వం, కరుణ, క్షమ, సంపూర్ణ మానవత్వమే మనిషిని మహానుబావుడిగా, దైవ స్వరూపుడిగా మారుస్తుందని పేర్కొన్నారు. ఏసు ప్రభువు ఏకకాలంలో దేవుని కుమారుడిగా గానూ దేవుడిగాను క్రైస్తవులు నమ్ముతారు. బైబిలు లోని క్రొత్త నిబంధనలో యేసు జీవితం, బోధలతో పాటు క్రైస్తవ విశ్వాసానికి సంబంధించిన అనేక విషయాలు వివరించబడ్డాయి. యేసు పురుత్థానంచెందిన 50 రోజుల తర్వాత వచ్చిన "పంతెకొస్తు" పండుగ దినాన క్రైస్తవం ఒక సమాజంగా ఏర్పడిందంటారు.

అందంగా ముస్తాబుచేసిన న్యాల్‌కల్, మెథడిస్ట్ చర్చిల దృశ్యం

అందంగా ముస్తాబైన చర్చిలు

మండలంలోని ప్రతి గ్రామంలో గల చర్చిలను అందంగా అలంకరించారు. చర్చిలకు రంగులు అద్ది అందమైన బొమ్మలను ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం గ్రామాల్లోని క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి అందంగా అలంకరించిన చర్చిలకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. అందుకై చర్చిల ఫాస్టర్లు ఈ పాటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని జీవనోపాధికై పట్టణాలకు వెళ్లిన క్రైస్తవులు తమ పిల్లా పాపలతో స్వగ్రామాలకు చేరుకున్నారు. వలస వెళ్లిన వారు గ్రామాలకు చేరుకోవడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. తమ వారి కోసం తెచ్చిన బహుమతులను అందుకుని చిన్నారులు, స్నేహితులు, బందువుల పడుతున్న ఆనందం అంతా ఇంతా కాదని చెప్పవచ్చు.

జహీరాబాద్‌లో..

సంగారెడ్డి, డిసెంబరు 24, ప్రభాతవార్త: క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకునే క్రిస్మస్ పండగను పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో చర్చిలను అందంగా ముస్తాబు చేశారు. చర్చిలకు రంగులు అద్ది రంగు రంగు విద్యుత్ దీపాలు, పూలతో ముస్తాబు చేశారు. డివిజన్ పరిధిలోని న్యాల్‌కల్, ఝరాసంగం, రాయికోడ్, కోహీర్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాల్లోని గ్రామాల్లోని చర్చిలు క్రిస్మస్ పండగను పురస్కరించుకుని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. జహీరాబాద్ పట్టణంలోని అతిపెద్ద చర్చి అయిన అల్లీపూర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చిని అతిసుందరగా ముస్తాబు చేశారు. పండగను పురస్కరించుకుని పట్టణంలోని వస్త్ర, కిరాణా, మిఠాయి, బొమ్మల దుకాణాలు కొనుగోలు దారులతో సందడిగా మారాయి. ఆయా గ్రామాలకు వలస వెళ్లిన వారు స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామంలో ముందస్తుగానే పండగ వాతావరణం కానవస్తోంది.

పౌరసరఫరాల కార్పోరేషన్ చైర్మన్‌ను కలిసిన రేషన్ డీలర్లు

కార్పొరేషన్ చైర్మన్ దృష్టికి రేషన్ డీలర్ల సమస్యలు

పరిష్కరించాలని సంఘం నాయకులు వినతి

సిద్దిపేట రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త: రాష్ట్ర పౌరసరఫరాల కార్పోరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి కరీంనగర్‌కు విచ్చేసిన రవీందర్‌సింగ్‌ను శనివారం సిద్దిపేట జిల్లాకు చెందిన రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్వర్యంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు లక్ష్మారెడ్డి, టి.రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు వంగరి నాగరాజు, జిల్లా అధ్యక్షులు కూర ప్రకాష్ అధ్వ ర్యంలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. గోదాం నుంచి డీలర్లకు వస్తున్న తక్కువ బియ్యం, కమిషన్, దిగుమతి హమాలి తదితర సమస్యలను రవీందర్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరినట్లు వారు తెలిపారు. రేషన్ డీలర్ల సమస్యలపై రవీందర్‌సింగ్ సానుకూలంగా స్పందిం చారని వివరించారు. కార్యక్రమంలో దుబ్బాక, అక్బర్‌పేట-భూంపల్లి, కొండపాక మండలాలకు చెందిన రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లా ప్రజలకు, క్రైస్తవులకు రాష్ట్ర ఆర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు శనివారం క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రేమ భావాన్ని,సేవాతత్పంతను, క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు. క్రిస్మస్ పండగను అనందోత్సహాలతో వేడుకగా జరుపుకోవాలన్నారు. క్రిస్మిస్ పర్వదినం సందర్భంగా పేద క్రైస్తవులకు ప్రభుత్వం కానుకగా బట్టలు పంపిణీ చేసిందన్నారు.యేసు ప్రభు దీవెనలతో సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశ స్థాయిలో అమలు అయ్యేలా బిఆర్ఎస్ పార్టీని దేశంలో గుణాత్మక మార్పు తెచ్చాల ఆశీర్వదాలు ఇవ్వాలని అకాంక్షించారు. ఈ పర్వదినాన్ని కుటుంబ సమేతంగా సుఖ: సంతోషాలతో వేడుకగా జరుపుకోవాలన్నారు.

మహిళ గొంతు కోసి దారుణ హత్య

మెదక్‌లోని పెద్ద బజార్ ఘటన

మెదక్ అర్బన్, డిసెంబర్24 ప్రభాతవార్త:

శెట్టిపల్లి గ్రామానికి చెందిన తలకొక్కుల వెంకటేశం, అతని కుటుంబ సభ్యులు బ్రతుకుదెరువు కోసం కొంత కాలం కిందట మెదక్‌కి వలస వచ్చి పెద్ద బజార్‌లో నివాసం ఉంటూ స్థానికంగా ఉన్న మార్కెట్‌లో కూరగాయలు అమ్ముకుంటూ వారి జీవనాన్ని కొనసాగించేవారు. వెంకటేశం-సుజాత దంపతులకు ఒక కొడుకు సాయి, ఒక కూతురు సుప్రియ ఉన్నారు. రోజు వారిగానే సుజాత, వెంకటేశం ఇద్దరు మార్కెట్‌కి వెళ్లి కూరగాయలు అమ్ముతుండగా మధ్యాహ్న భోజనం కోసం ఇంటికెళ్లి వంట చేసి తీసుకొని వస్తాను అని సుజాత తన భర్త వెంకటేశంకు చెప్పి ఉదయం 10.00 గంటలకు ఇంటికి వెళ్లింది. మధ్యాహ్నం 1.00 గంట అవుతున్నా సుజాత మార్కెట్‌కి రాకపోగా ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదని భర్త అయిన వెంకటేశం ఇంటికి వెళ్లి చూడగా తన భార్య అయిన సుజాత (42) గుర్తు తెలియని దుండగులు మెడ భాగం, గొంతు భాగం కోసి ఒంటి మీద ఉన్న బంగారు తాడుని ఎత్తుఎళ్లారు. ఈ విషయాన్ని గమనించిన భర్త వెంకటేశం స్థానికుల సహాయంలో పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న మెదక్ డీఎస్పీ సైదులు, మెదక్ టౌన్ సీఐ మధు, రూరల్ సీఐ విజయ్ కుమార్, మెదక్ టౌన్ ఎస్ఐ మల్లారెడ్డి, పోలీసు సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ద్వారా చేరుకొని ఆధారాలు సేకరించారు. ఈ సంఘటనతో పెద్దబజార్‌లోని వ్యాపారస్తులు, కాలనీవాసులు పెద్దఎత్తున వారి ఇంటి వద్దకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రోహిణి ప్రియ దర్శిని ఘటన స్థలానికి చేరుకొని హత్య జరిగిన తీరును పరీక్షించారు. దుండగులను వెంటనే పట్టుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బాధితులకు హామీ ఇచ్చారు.

గిరిజనబంధును ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలి

హుస్నాబాద్‌లో గిరిజనబంధు కోసం,ఎస్టీకమిషన్ ఏర్పాటు చేయాలంటూ గిరిజన నాయకుల నిరసన ప్రదర్శన

హుస్నాబాద్,డిసెంబరు24,ప్రభాతవార్త

గిరిపుత్రుల అభ్యన్నతికోసం గిరిజనులకు ప్రత్యేకంగా ఎస్టీకమిషన్‌ను నియమిస్తూ అలాగే గిరిజన యూనివర్సిటీ,గిరిజనబంధును ప్రకటించి పది లక్షల రూపాయలను అందించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తమ నిరసన వ్యక్తం చేశారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తా నుండి అంబేద్కర్‌చౌరస్తా వంకు గిరిజనులు ర్యాలీ నిర్వహించి తమ నిరసనను తెలియచేసారు.అలాగే శ్రీసంత్‌సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం రు.ఈ ప్రదర్శన కార్యక్రమం శ్రీ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నిర్వహించారు.అలాగే ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.గిరిజనులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణంతో పాటు గిరిజనబంధు కార్యక్రమం ప్రకటించి పదిలక్షల రూపాయలను అందించాలని డిమాండ్ చేశారు.గిరిజన జనాభా అధికంగా కలిగిన హుస్నాబాద్ ప్రంతమని తెలంగాణ రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలోనే ఈ హామీలన్ని ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన నాయకులు రాష్ట్ర అధ్యక్షులు అంగోతు రాంబాబు నాయక్,ప్రముఖ గాయకులు,రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షులు డాక్టర్ ఎస్‌పినాయక్,కార్యనిర్వహణ అధ్యక్షులు రఘురాంరాథోడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రేఖ్యా నాయక్,సంతోష్‌నాయక్,మురళినాయక్,శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

మెదక్, డిసెంబర్24 ప్రభాతవార్త:

మండలంలో పని చేస్తున్న ప్రభుత్వ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేసినప్పుడే ప్రజానికానికి పూర్తి న్యాయం జరుగుతుందని, అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. శనివారం ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మదన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నేడు అన్ని జిల్లాల్లోని గ్రామాలన్ని అభివృద్ధి పథంలో ముందకు వెళ్తున్నాయని, సంక్షేమ పథకాలు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ఈ మండలంలో ఏ గ్రామంలో కూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన బాధ్యత వివిధ శాఖల అధికారులు, సిబ్బందిపై ఉందన్న విషయాన్ని గమనించాలన్నారు. రైతులే రాజులు కావాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని, ప్రస్తుత పరిస్థితుల్లో పంటలకు విద్యుత్ సరఫరా నిరవధికంగా అందించాలన్నారు. నర్సాపూర్ నియోజకవర్గాన్ని జిల్లాలోనే ఆదర్శంగా చేయాలనే తపనతో అందరినీ కలుపుకుని శ్రమిస్తున్నామన్నారు. ఈ మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు సంతృప్తి కరంగానే ఉన్నాయన్నారు. ప్రభుత్వం నుండి వస్తున్న ప్రతి అంశాన్ని ప్రజలకు చేరవేసే విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రధానంగా గ్రామాలలో విద్యుత్ సరఫరా, మంచినీరు రోడ్లు, తదితర విషయాల్లో శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్‌రెడ్డి, ఎంపీడీవో నవీన్ కుమార్, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, మిషన్ భగీరథ ఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఈఈ కిషన్, డిప్యూటీ తహశీల్దార్ ప్రభుదాస్, ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏఈలు దుర్గాప్రసాద్, భాస్కర్‌రావు, ప్రవీణ్, మండల విద్యాధికారి బుచ్చా నాయక్, ప్రభుత్వ వైద్యాధికారిణి సంధ్య, పశు వైద్యాధికారిణి సంధ్యా రాణి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

మంత్రి హరీష్‌రావు స్వగృహంలో సిపిఐ నాయకులు చాడతో కలిసి కలుసుకున్న గౌరవెళ్ళి ముంపు బాధితులు

గౌరవెళ్ళి ప్రాజెక్టు ముంపు బాధితులకు న్యాయం చేస్తాం

- చాడ ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన ముంపు బాధితులు

హుస్నాబాద్,డిసెంబరు24,ప్రభాతవార్త

గౌరవెళ్ళి ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపుకు గురవుతున్న బాధితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ విషయంలో తగిన న్యాయం చేస్తామని వారిని అన్యాయం కానివ్వకుండా చూసుకుంటామని రాష్ట్రఆర్థికశాఖా మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావు హామీ ఇచ్చినట్లు సిపిఐ జాతీయకారయవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి వివరించారు.ఈ నేపథ్యంలో శనివారం ముంపు బాదితులను తీసుకుని వెళ్ళి రాజధానిలోని మంత్రి హరీష్‌రావు స్వగృహంలో బాధితులతో కలిసి వినతిపత్రం అందించారు.ఈ మేరకు ముంపు బాధితులకు తగిన న్యాయం చేస్తామని పక్కా హామీ ఇచ్చినట్లు చాడ వెంకటరెడ్డి చెప్పారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు పనులు ఆరంభమైన 2015నుండి డిసెంబరు 31 2022వరకు వివాహాలు అయిన యువతులు సుమారుగా 100మంది వరకు ఉన్నారని చాడ వెంకటరెడ్డి మంత్రి హరీష్‌రావుకు కూలంకషంగా వివరించారు.గుడాటిపల్లి గ్రామమైన గౌరవెళ్ళి ప్రాజెక్టు ముంపు బాధితులు గత ఏడాది డిసెంబరు 18వరకు 324మంది పేర్లను అక్కడి గుడాటిపల్లి గ్రామ పంచాయితీలో వినతిపత్రాలు ఇవ్వడంతో వారు ఈ జాబితాను ప్రకటిచారని చెప్పారు.ఇందులో విహహం అయిన వారి జాబితాను డిసెంబరు 31 12 2022 వరకు తొలగించారని అయితే ఇందులో ఇంకా వంద మంది నష్టపరిహారం అందచేయాల్సిన అవసరం ఉం దని చాడ వెంకటరెడ్డి మంత్రి హరీష్‌రావుకు వివరించగా ఈ సమ స్యను తాము పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు చాడ వెంకటరెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ముంపుకు గురవుతున్న 1500మంది బాధితులకు సంబంధించి డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణ కోసం ఒక్కొ క్కరి 5లక్షల రూపాయల పరిహారం అందించేలా చూడాలని చాడ వెంకటరెడ్డి మంత్రి హరీష్‌రావును కోరారు.

26 నుంచి హాత్‌సే హాత్ జోడో : డిసిసి అధ్యక్షులు

విలేఖరులతో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు తిరుపతిరెడ్డి

పాపన్నపేట, డిసెంబరు 24, ప్రభాతవార్త: ఈ నెల 26వ తారీఖు నుంచి హాత్‌సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాతను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలోని హరతి హోటల్‌లో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి విలేఖరులతో మాట్లాడారు. ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు ఎఐసిసి, పిసీసీ ఆదేశాల మేరకు మండల కేంద్రాలతో పాటు బూత్ స్థాయిలలో హాత్‌సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. రాహుల్ గాంధీ చేపడుతున్న భారత్ జోడోయాత్ర, ప్రసంగాలను సిడి రూపంలో, గోడ పత్రిక, కరపత్రాలను ప్రతి ఇంటింటికి చేరే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో పూర్వ కార్యకర్తలతో కలిసి నూతన కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ జండాను ఆవిష్కరించే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌తో రైతులను దోచుకుంటున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు వెంటనే ఏక కాలంలో పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూంలు మంజూరు చేయాలన్నారు. వచ్చే శాసన సభ ఎన్నికల్లో అసెంబ్లిపై కాంగ్రెస్ జండా ఎగరడం తథ్యమని జ్యోషం చెప్పారు. కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మ్యాడం బాలకృష్ణ, సుప్రభాతరావు, కిషాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, పిసిసి సభ్యులు మున్నూర్ కిషన్, మామిళ్ల ఆంజనేయులు, గోవిండ్‌నాయక్,డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, పార్టీ ప్రజాప్రతినిధులు శ్రీనివాస్, రమేశ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు కలీం, సతీష్ పాల్గొన్నారు.

మంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

జిల్లా కలెక్టర్ శరత్

సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 24, ప్రభాతవార్త:

మంత్రి హరీష్ రావు ఈ నెల 27న జిల్లాలో పర్యటించనున్నందున, మంత్రి పర్యటన సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ నెల 27న రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖల మంత్రి హరీష్ రావు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డిలతో కలిసి కలెక్టర్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ఆయా శాఖల అధికారులతో మంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి, సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవన ప్రారంభానికి, హోతి (కె) శివారులో షాదిఖానా, మినీ హజ్ హౌస్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, పిఆర్, ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మత్తుల పనులు, ఇతర అభివృద్ధి పనుల ప్రారంభాలకు ఆయా అధికారులు అవసరమైన అన్ని పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా పనులకు సంబంధించి ఏవేని చిన్న చిన్న పనులు మిగిలి ఉంటే రేపటి లోగా పూర్తి చేసి సిద్ధం చేయాలన్నారు. ఏలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు రాజర్సి షా, వీరారెడ్డి, జెడ్పీసీఈవో ఎల్లయ్య, ఆర్‌అండ్‌బి, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్, టిఎస్ ఎంఐడిసి, తదితర ఇంజనీరింగ్ శాఖల అధికారులు, జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి, తాహసిల్దార్, హౌసింగ్ మేనేజర్ పాల్గొన్నారు.

మంత్రి పర్యటనపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ శరత్, పక్కన జెసి, హాజరైన సంబంధిత అధికారులు

మెదక్‌లో కుంటుపడుతున్న అభివృద్ధి

-మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్24 ప్రభాతవార్త:

మెదక్ జిల్లా కేంద్రం అయ్యాక అభివృద్ధిలో రోజురోజుకూ మెదక్ పట్టణం అభివృద్ధిలో కుంటుపడుతుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయంలో తీవ్ర జాప్యం జరుగుతుందని విమర్శించారు. మెదక్ తరువాత నిర్మాణాలు చేపట్టిన జిల్లాల్లో ఇప్పటికే పూర్తయి ప్రారంభించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలు వెంటనే పూర్తి చేసి పాలన సాగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. మెదక్ రోడ్డు వెడల్పులో భాగంగా మహాత్మా గాంధీ విగ్రహం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం, కమ్యూనిస్టు నేత కేవల్ కిషన్, మెదక్ మొదటి మున్సిపల్ చైర్మన్ సోమలింగం విగ్రహాలను తొలగించి నెలలు గడుస్తున్నా నేటికి ఏర్పాటు చేయక పోవడం దురదృష్టకరమన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి తొలగించిన విగ్రహాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

కంది, డిసెంబరు 24, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కంది గ్రామ శివారులో చేర్యాల చౌరస్తా వద్ద శ

వైభవంగా మహాపడి పూజ

అయ్యప్ప స్వామి మహాపడి పూజల్లో పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ,ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్, రవిమాదిగలు

బేగంబజార్, డిసెంబర్ 24 ప్రభాతవార్త: అయ్యప్ప స్వామి మహాపడి పూజ కట్టమైసమ్మ సన్నిధానంలో పూజల్లో రవి మాదిగ గురుస్వామి, యోగేష్‌గురుస్వామి ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా కొనసాగింది.మహాపడి పూజ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు.బిఆర్‌ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్, శాంతిదేవి, ఎ.పురుషోత్తం, మాజీ ఎస్సీ కమిషన్ సభ్యులు కె.రాములు,చుడీబజార్ హరిజనసేవక్ మండలి ప్రధాన కార్యదర్శి ఎం.ధర్మేందర్‌లు పాల్గొన్ని అయ్యప్పస్వామి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

మిని క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నికేక్‌కట్ చేస్తున్న బిఆర్‌ఎస్ నాయకులు,జిజివైఎఫ్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్

అప్జల్‌గంజ్, డిసెంబర్ 24 ప్రభాతవార్త: గోషామహాల్ నియోజకవర్గంలోని పూల్‌బాగ్ మైదానంలో ఏర్పాటు చేసిన మిని క్రిస్మస్ వేడుకల్లో బిఆర్‌ఎస్ నాయకులు,జిజివైఎఫ్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.బాస్కర్, కాంతమ్మ,సదానంద్, ఆర్.ఎ. వినోద్‌కుమార్,డాక్టర్ ఆనంద్‌రావుల, క్రైస్తవులు పాల్గొన్నారు.

అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పది : కోలేటి దామోదర్

హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ దామోదర్ గుప్తను సన్మానిస్తున్న వాసవి సేవా సమితి ప్రతినిధులు, తేలుకుంట సతీష్‌గుప్త తదితరులు

కంటోన్మెంట్,డిసెంబర్ 24 ప్రభాతవార్త: అన్నిదానాల్లో కన్న అన్నదానం గొప్పదని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పోరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్త తెలిపారు. కంటోన్మెంట్ 5వ వార్డు వాసవి నగర్‌లో వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కోలేటి దామోదర్‌ను వాసవి సేవా సమితి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వాసవి కాలనీ మాజీ అధ్యక్షులు తేలుకుంట సతీష్‌గుప్త, ప్రతినిధులు అమర్‌నాథ్, శ్రీనివాస్, అఖీల్, లింగేశ్, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బుర్రా సాయిమాధవ్‌కు 'పింగళి విశిష్ట సినీ రచనా పురస్కారం'

చిక్కడపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త: తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, సాంస్కృతికబంధు సారిపల్లి కొండలరావు సారధ్యంలో యువకళావాహిని ఆధ్వర్యంలో అనాటి విఖ్యాత సినీరచయిత పింగళి నాగేంద్రరావు జయంతి సందర్భంగా సినీ రచయిత డాక్టర్ బుర్రా సాయిమాధవ్‌కు 'పింగళి విశిష్ట సినీ రచనా పురస్కారం'ను 30న నగరంలోని రవీంద్రభారతిలో ముఖ్యఅతిథిగా హాజరయ్యే విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వరరావు చేతులమీదుగా అందించబోతున్నట్లు నిర్వాహక సంస్థ అధినేత, కళావాచస్పతి లంక లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి జి.మల్లికార్జునరావు వివరించారు. డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ అధినేత సారిపల్లి కొండలరావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమాన్ని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, ప్రముఖ సినీ రచయిత లక్ష్మీభూపాల, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం, తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య, కేంద్ర సంగీత నాటక అకాడమి సభ్యురాలు డాక్టర్ ఎస్పీ.భారతి, సినీవిజ్ఞాన విశారద ఎస్వీ.రామారావు తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పింగళి రచనతో రాణించిన మహత్తర పౌరాణిక చిత్రం 'మాయాబజార్' రంగస్థల చలనచిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు.

బాలికలు విద్యాపరంగా అభివృద్ధి చెందాలి : శైలజ

మారేడ్‌పల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసంపై బోధించిన శైలజను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్వల్ తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 24 ప్రభాత వార్త: విద్యార్థులు నిత్య జీవితంలో ఎదురైయ్యే సమస్యలు, సవాళ్లను ఎదుర్కోవడానికి కలిసి ఉండాల్సిన శక్తి సామర్థ్యాలు, ధైర సాహసాలను పెంపొందించుకోవాలని సహజ పౌండేషన్ చైర్మన్ శైలజ పిలుపునిచ్చారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాసం అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు సెల్‌ఫోన్, అంతర్ భాగాలను ఉపయోగించుకునే విధానంను, అనుసరించాల్సిన విధానాలను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్వల్ మాట్లాడుతూ బాలికలు విద్యా పరంగా అభివృద్ధి చెంది సమాజాభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. పోటీ ప్రపంచంలో ప్రతి సబ్జెక్ట్‌లో మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా శైలజకు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శంకర్ రెడ్డి, అంజనేయులు, తిరుపతయ్య, ఎస్వప్న, చైతన్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలు సమాజంలో శాంతిని పెంచుతాయి : ప్రకాశ్‌గౌడ్

మణికొండ మున్సిపాలిటీలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, డిసెంబర్ 24 ప్రభాతవార్త : క్రిస్మస్ వేడుకలో సమాజంలో శాంతిని పెంచుతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మణికొండ మున్సిపాలిటీలో పరిధి లోని చిత్రపురి కాలనీ, బాప్టిస్ట్ చర్చ్‌లలో ప్రభు త్వం తరపున క్రిస్మస్ కిట్‌లను ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సదర్భంగా కేక్‌లు కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనల వలన సమాజంలో శాంతి పెరుగుతుందన్నారు. సర్వ మతాలను సమాన దృష్టితో ఆదరిస్తున్న ఏకైక సర్కారు తెలంగాణ సర్కారు అని తెలిపారు. అన్ని పర్వదినాలలో నిరుపేదలకు చీరలు, తోఫాలు, కిట్‌లు అందిస్తూ వారి వారి సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తున్నామన్నారు. సమాజం అంటే అన్ని వర్గాల ప్రజలన్న భావనతోనే సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ సర్కారు పని చేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు శాంతి,భద్రతలకు కూడా పెద్దపీఠ వేస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, మున్సిపల్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు, ఫాస్టర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సందేశాత్మక నాటకం 'పాకుడురాళ్ళు' : డా. కె.వి.రమణాచారి

రవీంద్రభారతి, డిసెంబరు 24 ప్రభాతవార్త : ప్రఖ్యాత రచయిత డా. రావూరి భరద్వాజ 1978లో రచించిన, 2013లో జ్ఞానపీఠ పురస్కారం పొందిన పాకుడురాళ్ళు అనే నవలను నస్రీన్ ఇషాక్ నాటక రూపకల్పన, దర్శకత్వం వహించగా రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో నిభా థియేటర్ ఎన్సెంబుల్ సంస్థ నిర్వహణలో రూపొందిన ఈ నాటకం సినీపరిశ్రమలోని లోగుట్టులు, ప్రతిభను నిరూపించుకోవడానికి చేయాల్సిన పనులు, నిలదొక్కుకోవడానికి పడాల్సిన పాట్లు, ఎంతెత్తుకెదిగినా చిన్నతప్పుచేస్తే అధఃపాతాళానికి పడిపోతామన్న సత్యాన్ని సందేశాత్మక దృశ్యకావ్యంగా అద్భుతంగా మలిచిన నాటకం పాకులురాళ్ళు నాటకమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి వివరించారు. 600 పేజీల నవలను 1.45 నిముషాల నాటకంగా మలిచి ప్రముఖపాత్రల్లో నటీనటులు భావన, భృగేష్, గౌరీషా, సురంజిత్‌రెడ్డి, లావణ్య, మాధురి, ప్రియాంక, రాహుల్, వికాస్ తదితరులు తమ అద్భుత నటనతో మనముందు సజీవంగా నిలిపిన ఈ నాటకం 26 సోమవారం రాత్రి 6.30గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రదర్శింపబడుతుందని, ఈ నాటకాన్ని అధికసంఖ్యలో నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు ఆసాంతం దర్శించి, రంగస్థలాన్ని కళాకారులను ప్రోత్సహించాలని కోరారు.

అటల్ బిహారి వాజపేయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కాంతారావు

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 24, ప్రభాతవార్త : భారతరత్న, భారత మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా కూకట్‌పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ అటల్ బిహారీ వాజపేయి క్రికెట్ ట్రోఫీ-2022 కార్యక్రమాన్ని శనివారం ఖైతలాపూర్ గ్రౌండ్స్‌లో ప్రారంభించారు. కూకట్‌పల్లి స్వచ్ఛ భారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు చేతుల మీదుగా టోర్న మెంట్ ప్రారంభించారు. మూడు రోజుల పాటు నాలుగు సిరీస్‌లో జరగనున్న ఈ క్రికెట్ ట్రోఫీలో రెండు టీమ్‌లు పాల్గొన్నాయి. ట్రోఫీలో పాల్గొన్న ఆటగాళ్ళను కాంతారావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం, ఏ వృత్తిలో ఉన్న కొంత సమయం క్రీడలకు కేటాయించాలన్నారు. ఆరోగ్యంతో పాటు మానసిక సమస్యలు తొలగిపోతాయన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం సైతం క్రీడలకు ప్రాముఖ్యత, ప్రోత్సాహాన్ని అందిస్తుంద న్నారు. కొన్ని వేలమంది క్రీడాకారులు మన దేశం నుండి అంతర్జాతీయంగా పతకాలు సాధిస్తూ దేశ ప్రతిష్టను మరింతగా పెంచుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రాని కి పదిహేను జిల్లాలకు ఖేలో ఇండియా కేంద్రాలను ఎంపిక చేసి ఒక్కో కేంద్రానికి ప్రతి సంవత్సరం ఐదు లక్షల రూపాయలను, శిక్షకుల వేతనాల కోసం మూడు లక్షల రూపాలయను కేటాయించిన ఘనత మోడీ ప్రభుత్వందేనని ఇక అభియాన్ ఆధ్వర్యంలో తుది మ్యాచ్ మంగళవారం ఉంటుందని, గెలుపొందిన ఆటగాళ్ళకు ప్రోత్సాహం కోసం బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి స్వచ్ఛ భారత్ అభియాన్ కమిటీ సభ్యులు, క్రీడాకారులు, విద్యార్థులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చార్మినార్‌లో మెగా మెడికల్ క్యాంపు

భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయ్ జయంతి సందర్భంగా చార్మినార్ దారుషిఫాలో మెగా మెడికల్ క్యాంపును ప్రారంభిస్తున్న ఆ పార్టీ నాయకులు

చార్మినార్, డిసెంబర్ 24 ప్రభాతవార్త : దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయ్ జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు చార్మినార్ అసెంబ్లీ పరిధిలోని దారుషిఫాలో మెగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ క్యాంపును మాజీ ముఖ్యమంత్రి నాదెళ్ల భాస్కర్‌రావ్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌లు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. వందలాది మంది నిరుపేదలు ఈ మెడికల్ క్యాంపుకు వచ్చి వివిధ జబ్బులపై నిష్ణాతులైన వైద్య బృందం చేత పరీక్షలు చేయించుకున్నారు. మందులను కూడా ఉచితంగానే అందించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం నాదెళ్ల భాస్కర్‌రావ్ మాట్లాడుతూ వాజ్‌పాయ్ పాలన వల్లనే భారతదేశం అణుశక్తిని సంతరించుకుందన్నారు. నాడు వాజ్‌పాయి తీసుకున్న సాహసోపేత నిర్ణయం వల్లనే నేడు మనం అణు సామర్థ్యం కలిగిన దేశాల సరసన నిలబడ్డామని వివరించారు. దేశమంతా రోడ్లను ఆధునీకరించిన ఘనత వాజ్‌పాయికే దక్కుతుందన్నారు. స్వతంత్ర్య భారత దేశంలో వాజ్‌పాయి పాలన సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందన్నారు. నీతివంతమైన, సురక్షితమైన పాలన అందించడంలో వాజ్‌పాయి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. యువత అంతా వాజ్‌పాయి చూపిన అడుగు జాడల్లో నడువాలని, భారతీయ జనతా పార్టీ(బీజేపీ)కి మద్దతుగా నిలిచి, ఎన్నికల్లో విజయాలను కట్టబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ జిల్లా అధ్యక్షులు పాండు యాదవ్, రఘునందన్, చార్మినార్ అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఉమా మహేందర్, ఫిర్దోస్ బక్రీ, హైదరాబాద్ పార్లమెంట్ ఫుల్‌టైమర్ హరీష్, అసెంబ్లీ కన్వీనర్ సురేందర్, నాయకులు ఫాతిమ, మెహిదీలీ తదితరులు పాల్గొన్నారు.

108 ఉద్యోగులకు పెంచిన వేతనాలు అమలు చేయాలి

సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర 108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర నేతలు

చిక్కడపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త: కోవిడ్ సమయంలో లక్షలాదిమంది ప్రాణాలు కాపాడడంలో ముందున్న 108 సిబ్బందికి పెంచిన రూ.4వేల వేతనాన్ని వెంటనే అమలు చేయాలని 10 డిమాండ్ చేసింది. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర 108 ఉద్యోగుల సంఘం అత్యవసర సమావేశం జరిగింది. అన్ని జిల్లాల ఉద్యోగుల సమక్షంలో రాష్ట్రంలోని 4యూనియన్‌లు రాష్ట్రఅధ్యక్షుడు వరప్రసాద్ నాయకత్వంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్, అప్పిరెడ్డి, మహేందర్‌రెడ్డి, అశోక్ మాట్లాడుతూ తెలంగాణ 108 సర్వీసులు ఒకపై ఒక యూనియన్ ఉండబోతోందని, ఉద్యోగుల సంక్షేమం కోసమే కృషి చేస్తోందన్నారు. ఈ నెల 27న ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో కార్మిక శాఖ కమిషనర్, ఉద్యోగుల సంఘం నాయకులు, జివికె-ఈఎంఆర్‌ఐ యాజమాన్యంతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సమావేశంలో గతంలో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం పెంచిన రూ.4వేలు వేతనాలు ఇప్పటివరకు చెల్లించలేదని, ఇక్కడే స్థాపించిన 108 సర్వీసులు దేశమంతా విస్తరించిందన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులతో పాటు అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త: తెలంగాణ ఎరుకల సంఘం(కుర్రు) రాష్ట్ర సమావేశం శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో డిమాండ్లను ఆమోదించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కుర్రా సత్యనారాయణ హాజరై ప్రసంగించారు. ఈ సమావేశంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నర్సింహా,రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుతాడి రాములు, లోకిని రాజు, కోశాధికారి కూతాడి రవికుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కంప శ్రీశైలం, రాష్ట్ర నాయకులు శ్రీరామ్ ఆనంద్, మండలపురం గోపాల్, కోనేటి రాజు, కేత్రి రాజశేఖర్, కెంసారం నాగులు, కెంసారం మల్లేష్, జిల్లా నాయకులు నిమ్మలకృష్ణ, లోకిని సమ్మయ్య, భిక్షపతతి, కూతాడి సురేశ్, రుద్రాక్ష వెంకన్న, దేవరాయి ఎల్లేష్, కెంసారం మురళీ తదితరులు పాల్గొన్నారు. ఎరుకల సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేక ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, హైదరాబాద్ నగరంలో ఎరుకల నిరుద్యోగ విద్యార్థినీ, విద్యార్థుల కోసం ప్రత్యేక ఏకలవ్య కోచింగ్ కేంద్రాన్నిఏర్పాటు చేయాలని, సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన 'గిరిజనబంధు'లో నిరుపేద ఆదివాసీ ఎరుకల కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, 10 శాతం ఎస్టీ రిజర్వేషన్ ప్రకారం విద్య, ఉద్యోగాలలో ఎరుకల తెగకు ప్రత్యేక పర్సంటేజీ కేటాయించాలన్నారు.

తప్పిపోయిన స్నేహితుని ఆచూకి కోసం పోలీసులకు ఫిర్యాదు

బేగంపేట డిసెంబరు 24,ప్రభాతవార్త : హోటల్‌లో పని ముగించుకుని భోజనం కోసం ఇంటికి బయలు దేరిన తన స్నేహితుడు ఇంటికి చేరక పోవడంతో ఆందోళనకు గురైన అతని మిత్రుడు బేగంపేట పోలీసులకు పిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసారు. బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి.బీహార్ రాష్ట్రం బిచ్చిచంచర్, బిచ్చిముంగర్ కు చెందిన కౌశల్ కుమార్ నగరంలోని ప్యారడైజ్ సమీపంలోని ఎయిర్ ఇండియా అనే హోటల్‌లో హెల్పర్ గా పని చేస్తున్నాడు.గత పదిహేను రోజుల క్రితం అతని చిన్న నాటి మిత్రుడు పృధ్వీరాజ్ కుమార్(14) ఉపాధి కోసం నగరానికి వచ్చాడు.బాలంరాయి దండు మారెమ్మ ఆలయం సమీపంలో నివాసం ఉంటున్నాడు. ఎయిర్ ఇండియా హోటల్ లో హెల్పర్ గా పనిలో చేరాడు.ఈ నెల 19వ తేదీన సాయంత్రం పని ముగించుకుని భోజనం చేసేందుకు హోటల్ నుంచి బాలంరాయిలోని ఇంటికి బయలు దేరాడు.అయితే సాయంత్రం గం 6.15నిల సమయంలో అతని మిత్రుడు కౌశల్ కుమార్ పృధ్వీరాజ్ కుమార్ కు పలు మార్లు ఫోన్ చేసాడు.అయితే అతని ఫోన్ స్విఛాఫ్ వచ్చిందన్నారు.దీంతో ఆందోళన చెందిన కౌశల్ కుమార్ అతని మిత్రుని ఆచూకి కోసం పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేసాడన్నారు.

సమాజంలో మార్పును తీసుకువచ్చేది కళాకారులే

తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ పూర్వ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటాచక్రపాణి

చిక్కడపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త: సమాజంలో మార్పును తీసుకువచ్చేది కళాకారులే నని, అలలాంటి కళాకారులలో బైండ్ల వారు కూడా ఉన్నారని తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ పూర్వ చైర్మన్, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఘంటాచక్రపాణి అన్నారు. డాక్టర్ జిలకర శ్రీనివాస్ రచించిన 'బైండ్ల సెంద్రెయ్య కథలు' గ్రంథావిష్కరణ సభ శనివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎకె.ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ ఘంటాచక్రపాణి హాజరవగా ఈ గ్రంథాన్ని ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్‌ఆవిష్కరించి ప్రసంగించారు. ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ మాదిగ ఉపకులాలలో ఒకరైన బైండ్ల వారు మాదిగలకు పురోహితులుగా పనిచేస్తూ అన్ని కులాల వారికి ఎల్లమ్మ,పోచమ్మ, మైసమ్మ పండుగలను నిర్వహిస్తూ వారిలోభక్తిభావాన్ని పెంపొందిస్తున్నారని చెప్పారు. ఎకె.ప్రభాకర్ మాట్లాడుతూ ఇది జమిడిక సృష్టించిన తుపాను అని, అనేక ఉపకులాల అస్థిత్వానికి సంబంధించిన పుస్తకం రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, దర్శకులు వేణ ఊడుగుల, ప్రేమ్‌రాజ్, భవనీయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గౌరీశంకర్, ఏర్పుల భాస్కర్, జూపాక సుభద్ర, మెర్సి మార్గరేట్, ప్రేమ్‌రాజ్, స్కైబాబు, జిలుకర పద్మ తదితరులు పాల్గొన్నారు.

గోవులకు ఆహారం

గోవులకు గడ్డివేస్తున్న భజరంగ్‌సేనా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎన్.ఆర్. లక్ష్మన్‌రావుగుప్త

అప్జల్‌గంజ్,డిసెంబర్ 24 ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గంలో ఉన్న గోశాలల్లో ఆవులకు భక్తులకు తమకు తొచ్చిన విధంగా ఆహారాన్ని అందచేశారు. ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఇమ్లీబన్‌లోని గోశాలల్లోగోవులకు భజరంగ్ సేనా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త గడ్డివేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ప్రతినిధులు ఎస్ రంజనీ, సూర్యశుక్లా,అశీష్,అనిరుద్,శ్రీనివాస్‌గుప్త,కాజల్,సతీష్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి ఉద్యోగుల వేతనం, పెన్షన్, గ్రాంట్ మంజూరు చేయాలి

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అంతరంగిక కార్యదర్శి శ్రీహరికి వినతిపత్రాన్ని సమర్పిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, కార్యదర్శి పాట్లూరి పద్మజ

చిక్కడపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ పరిధిలోని శాఖా గ్రంథాలయాల ఉద్యోగులతో పాటు పెన్షన్ దారులకు ప్రతి నెలా ఎలాంటి ఇబ్బందులు రాకుండా వేతనం, పెన్షన్ గ్రాంట్ తక్షణమే మంజూరు చేసేలలా చర్యలు తీసుకోవాలని సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి, కార్యదర్శి పొట్లూరి పద్మజ కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ వ్యక్తిగత కార్యదర్శి(పీఏ) వి.శ్రీహరి, సహాయ కార్యదర్శి పి.శ్యామ్‌సుం దర్‌ల ను కలిసి వినతిపత్రాలను సమర్పించారు. ప్రతి నెల క్రమం తప్పకుండా వేతనాలు, పెన్షన్‌లు, గ్రాంట్‌లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు వివరించారు. అధికారులను కలిసిన వారిలో గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు అవినాష్‌రావు, టిఎన్జీఓ నేత వెంకటేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నాలా పనులను యుద్ధ ప్రతిపాదికపైన పనులను చేయించే విధంగా చూడాలి

ఎమ్మెల్యే టి.రాజాసింగ్‌కు వినతిపత్రం అందచేస్తున్న గోషామహల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు డి.గోపాల్‌జీ

గోషామహల్, డిసెంబర్ 24ప్రభాతవార్త: కుంగిపోయిన గోషామహల్ నాళా పనులను యుద్ధ ప్రతిపాదికపైన పనులను చేయించే విధంగా చూడాలని కోరుతూ గోషామహల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, బిజెపి నాయకులు డి.గోపాల్ ప్రతినిధి బృందం స్థానిక శాసనసభ్యులు టి.రాజాసింగ్‌ను కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ మేరకు ఆయన స్పందిస్తూ వీలైనంత తొందరగా జిహెచ్‌ఎంసి కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లి నాళా పనులను పునరుద్దించే విధంగా చూస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు.నాళా కుంగిపోవడం మూలంగా స్థానికులకు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నట్లు చెప్పారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కె.రాజేష్, అభిజిత్, టి.సంజయ్, డి.నరేష్, బి.సాయి తదితరులు పాల్గొన్నారు.

'డ్రైవర్‌బాబు డాక్టరయ్యాడు' కథాసంపుటి గ్రంథావిష్కరణ

చిక్కడపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త: జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్, త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో పొత్తూరి జయలక్ష్మి రచించిన 'డ్రైవర్‌బాబు డాక్టరయ్యాడు' కథాసంపుటి ఆవిష్కరణ కార్యక్రమాన్ని 28న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో సాయంత్రం జరుగుతుందని నిర్వాహక సంస్థ అధినేత గుదిబండి వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి వి.వి.రాఘవరెడ్డి వివరించారు.

నెక్లెస్‌రోడ్‌లో "పక్కా హైదరాబాద్ "కార్నివాల్

వచ్చేనెల 2వరకు కొనసాగనున్న ప్రదర్శన

ప్రదర్శనకు హాజరైన సందర్శకులు

హైదరాబాద్, డిసెంబర్ 24,ప్రభాతవార్త: నగరవాసులు ఆసక్తిగా ఎదురుచూసే ఎంటర్టైన్‌మెంట్ కార్నివాల్ పక్కాహైదరాబాద్ ఎగ్జిబిషన్ నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో ప్రారంభమైంది. ఈమేరకు శనివారం జరిగిన ప్రారంభవేడుకలకు ఉత్తమ స్

విజయవంతమైన సిఐటియు మహాసభలు

గజ్వేల్, డిసెంబర్ 24 (ప్రభాతవార్త): సిద్దిపేట పట్టణంలో ఈనెల 21 నుండి 23 వరకు నిర్వహించిన సిఐటియు రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం అయ్యాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మహాసభల నిర్వహణకు ఆర్థికంగా సహకరించిన, ఏర్పాట్లలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వామ్యమైన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డికి ఘన సన్మానం

ఆత్మ కమిటీ చైర్మన్, డైరెక్టర్లను సన్మానించిన దృశ్యం

గజ్వేల్, డిసెంబర్ 24 (ప్రభాతవార్త): గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, డైరెక్టర్లు వెంకటేశం, లక్ష్మణ్, హనుమంతరెడ్డి, కూరాకుల సాయి, నవీద్, కొమురవెళ్ళి సంపత్‌లను శనివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని 18వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు ఊడెం కృష్ణారెడ్డి పార్టీ కోసం నిరంతరం పని చేస్తూ తెలంగాణ ఉద్యమ సమయంలో విశేష సేవలు అందించారని, అతన్ని గుర్తించిన అధిష్టానం ఆత్మ కమిటీ చైర్మన్‌గా నియామకం చేయడం అభినందనీయమన్నారు. నూతన ఆత్మ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు వ్యవసాయదారులకు అందుబాటులో ఉంటూ పదవులకు వన్నె తెచ్చేవిధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకుడు ఎన్‌సి.సంతోష్‌గుప్త, 18వ వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్‌సిడి మందుల కిట్‌లు అందజేత

ఎన్‌సిడి కిట్‌లు అందజేస్తున్న కౌన్సిలర్ అర్చన

గజ్వేల్, డిసెంబర్ 24 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్ ఆధ్వర్యంలో బిపి, షుగర్ ఉన్న రోగులకు ఎన్‌సిడి మందుల కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అర్చన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో ప్రభుత్వాసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు.ఏఎన్ఎం సుజాత, ఆశా వర్కర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు

మాట్లాడుతున్న అయ్యప్పస్వాములు

గజ్వేల్, డిసెంబర్ 24 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు, స్వాములకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, అయ్యప్ప దేవాలయ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్, బొగ్గుల సురేష్, దుర్గాప్రసాద్, దుర్గం స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్‌లోని అయ్యప్ప దేవాలయం కేరళలో ఉన్న ఆలయాన్ని పోలి ఉంటుందని అన్నారు. అయ్యప్ప మాలధారణ వల్ల మానసిక ఉల్లాసం, ఆరోగ్యంతో పాటు కోరిన కోరికలు నెరవేరుతాయని అన్నారు. ఆలయంలో అయ్యప్పస్వాముల ఆధ్వర్యంలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదివారం, సోమవారం ఆలయంలో నిర్వహించే మహా పడిపూజకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి వారి కరుణ కటాక్షాలు పొందాలని కోరారు. మహాపడి పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

మండల వ్యవసాయాధికారి రాజ్‌నారాయణ

రామాయంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త :

జనవరి 7, 2023 లోపు కొత్తగా పాసుబుక్కులు వచ్చిన రైతులు రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకోవాలని రామాయంపేట మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ తెలిపారు. శనివారం నాడు ఆయన మాట్లాడుతూ రైతుబంధు యాసంగి 2022 -23 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసిందని ఆయన తెలిపారు. డిసెంబర్ 20 లోపు పట్టా పాస్‌బుక్‌లు కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులని ఆయన తెలిపారు. మండల వ్యాప్తంగా 476 మంది రైతులు కొత్త పుస్తకాలు కలిగి ఉన్నారని, వారు వెంటనే సంబంధిత జిరాక్స్ పత్రాలను కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఇంతకుముందు రైతుబంధు వచ్చి తమ విస్తీర్ణంలో మార్పులు చేర్పులు అయినవారు డాక్యుమెంట్స్‌ను తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఇంతకుముందు రైతుబంధుకు సంబంధించిన డబ్బులు క్రాప్‌లోన్ ఖాతాలో పడినవారు, బ్యాంకు ఖాతా క్లోజ్ అయినవారు కొత్త సేవింగ్ బ్యాంక్ ఖాతా వివరాలను వ్యవసాయ విస్తీర్ణాధికారికి అందజేసి ఖాతా వివరాలను మార్చుకునే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ తెలిపారు.

తొగుటలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంటు

తొగుట, డిసెంబర్ 24, ప్రభాతవార్త :

తొగుట మండల కేంద్రంలోని హైస్కూల్ మైదానంలో ఈనెల 26 నుంచి జిల్లా నెహ్రూ యువ కేంద్రం అధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు యువ కేంద్రం నేషనల్ వాలంటీర్ పరమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అసక్తి కలిగిన క్రీడాకారులు ఈనెల 25 సాయంత్రంలోగా తమ పేర్లు నమోదు చేసుకో వాలన్నారు. పూర్తి వివరాలకు 9010193365 నంబర్‌ను సంప్రదిం చాలన్నారు.

ఇనార్బిట్ దుర్గం చెరువు రన్ కోసం సిద్ధమైన ఇనార్బిట్ మాల్

మూడవ ఎడిషన్ ఇనార్బిట్ దుర్గం చెరువు రన్ మూడవ ఎడిషన్‌ను 2023 జనవరి 29న నిర్వహించడానికి ఇనార్బిట్ మాల్ హైదరాబాద్ సిద్ధమైంది. పెర్‌ఫార్మెన్స్, అథ్లీజర్ అప్పెరల్ బ్రాండ్ ఆల్డ్‌లైఫ్ ఓన్లీ ఎట్ షాపర్స్ స్టాప్ దీనికి తగిన మద్దతు అందిస్తుంది. ఐడీసీఆర్ కోసం రిజిస్ట్రేషన్‌న్లు ప్రారంభమయ్యాయి.ఈ రన్స్ ఇనార్బిల్ మాల్ హైదరాబాద్ వద్ద ప్రారంభమై దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జ్ మీదుగా హైదరాబా ద్‌లో అత్యంత అందమైన ల్యాండ్‌మార్క్ ద్వారా జరుగుతాయి.

జాతీయ క్రీడాకారున్ని సన్మానిస్తున్న దృశ్యం

జాతీయ క్రీడాకారునికి ఘన సత్కరం

మిరుదొడ్డి, డిసెంబర్ 24, ప్రభాతవార్త : మిరుదొడ్డి మండల కేంద్రంలో మంజీర యూత్ అధ్వర్యంలో జాతీయ బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారున్ని శనివారం ఘనంగా సత్కరించారు. ఇటీవల జెఎన్‌టీయూ యూనివర్శిటీలో జరిగిన సెలెక్షన్స్‌లో అత్యంత ప్రతిభ కనబరిచి మిరుదొడ్డికి చెందిన అందె చేతన్‌గౌడ్, వేముల యువతేజ యూనివర్శిటీ జట్టుకు ఎంపికయ్యారు. దీంతో క్రీడాకారులను శాలువాతో సత్కరించారు. క్రీడాకారులు జనవరి 13 నుంచి 17 వరకు మంగళూరు యూనివర్శిటీ కర్ణాటకలో జరిగే బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొంటారు. మండల కేంద్రం నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల మాజీ ఎంపిటిసి గొట్టం భైరయ్య, టిపిటిఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె రామచంద్రం, మంజీర యూత్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తోట వెంకటరెడ్డి, చెన్నై భూపాల్‌గౌడ్, క్రీడాకారులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చెన్నై లచయ్య, బోయిని శ్రీనివాస్, పోడేటీ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంటు

మిరుదొడ్డి, డిసెంబర్ 24, ప్రభాతవార్త : మిరుదొడ్డి మండల కేంద్రంలో మెదక్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ఎంపిపి గజ్జల సాయిలు, పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగంలు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ మిరుదొడ్డి మండల కేంద్రంలో జనవరి 3 నుంచి దుబ్బాక నియోజకవర్గం టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని వివరించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల అసక్తిగల క్రీడాకారులు పాల్గొనాలన్నారు. విజతలకు మొదటి బహుమతి రూ.25 వేలు, రెండో బహుమతి రూ.15 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో సత్తయ్య, ధర్మారం కుమార్, ధర్మారం బాబు, ఐలయ్య, కొండల్‌రెడ్డి, విజయ్, నర్సింలు, సత్తిరెడ్డి, నక్క సాయి, సతీష్, కృష్ణ, అజయ్, పృద్వీ పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎంపి

తొగుట, డిసెంబర్ 24, ప్రభాతవార్త : నిరుపేదలకు ఎంపి ప్రభాకర్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన అనిమెల్లా చంద్రమ్మ అనారోగ్యంతో నిమ్స్ అసుపత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య సహాయం చేయాలని ఎంపిటిసి సుతారి లలిత రమేష్ ఎంపి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఎంపి సిఎం సహాయ నిధి నుంచి రూ. లక్ష మంజూరు చేయించారు. లక్ష రూ పాయల చెక్కును శనివారం లబ్దిదారునికి అందజేశారు. ఎంపి దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

తొగుట, డిసెంబర్ 24, ప్రభాతవార్త : తొగుట మండలం ఎటిగడ్డ కిష్టాపూర్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ప్రసాద్‌రెడ్డి అనారోగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మరణించిన విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు గజ్వేల్ అర్‌అండ్‌అర్ కాలనీలో బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మిరుదొడ్డి, డిసెంబర్ 24, ప్రభాతవార్త : అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల మేడిపల్లి సాయికృష్ణ అత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చిందం రాజకుమార్ బాధిత కుటుంబాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి అర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ చిన్న వయసులో సాయికృష్ణ అత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పన్యాల వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి ఎల్లేషం, వార్డు సభ్యులు పర్శయ్య, నరసయ్య, నర్సింలు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి భక్తులే ముఖ్యం : చైర్మన్ గీస బిక్షపతి

పాలక మండలి చైర్మన్, డైరెక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త : శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయాన్ని మంత్రి తన్నీరు హరీష్‌రావు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిల సహకారంతో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని..దేవాలయానికి భక్తులే ముఖ్యమని అలయ పాలక మండలి చైర్మన్ గీస భిక్షపతి అన్నారు. మల్లన్న దేవాలయం పాలక మండలి చైర్మన్ గీస భిక్షపతి, ధర్మకర్త గడ్డం మహేష్ యాదవ్‌ను హైదారాబాద్‌కు చెందిన యాదవ భక్తులు శనివారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ గీస భిక్షపతి మాట్లాడుతూ జనవరి 22న జరిగే పట్నం వారం మొదటి అదివారంకు సుమారు లక్ష మంది భక్తులు హాజరవుతారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో హైదారాబాద్‌కు చెందిన పయ్యావుల ప్రవీణ్ యాదవ్, నేతుల దుర్గా యాదవ్, బొల్లారం జగదీష్‌యాదవ్, న్యాయవాది ప్రవీణ్‌కుమార్, కాచిగూడ మిథున్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే సంక్షేమ పథకాలు

దుబ్బాక ఎమ్మెల్యే మాదవనేని రఘునందన్‌రావు

రాయపోల్,డిసెంబర్ 24, ప్రభాతవార్త నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు జెండా పక్కన పెట్టి ముందుకు సాగాలని దుబ్బాక ఎమ్మెల్యే మాదవనేని రఘునందన్‌రావు అన్నారు.శనివారం రాయపోల్ మండల కేంద్రంతో పాటు గొల్లపల్లి, ఉదయ్‌పూర్, కొత్తపల్లి, రాంసాగర్, వీరానగర్, తిమ్మక్కపల్లి, అనాజిపూర్ గ్రామాలలో సొంత నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని సుమారు 4వేల గ్రామాలకు నూతన గ్రామ పంచాతీలకు 20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్రంలో నూతన గ్రామ పంచాతీలకు నిధులు కావాలని లేఖ రాయడంతోనే కేంద్రం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. కొందరూ రాష్ట్ర ప్రభుత్వమే నూతన గ్రామ పంచాయితీలకు నిధులు మంజూరు చేసిందని సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నారని అన్నారు.గత ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం దుబ్బాక నియోజకవర్గంలోని పెండింగ్ పనులన్ని పూర్తి చేయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వెంకటనర్సింహారెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ షేకమ్మ,బిజెపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట్‌గౌడ్, సీనియర్ నాయకులు రాజాగౌడ్, బిజెపి దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్‌రెడ్డి,దయాకర్‌రెడ్డి, చుంచనకొట క్రిష్ణ, సత్యం, నీల స్వామి, టెంకంపేట నర్సింలు, గజ్వేల్ రాంచంద్రం, సుకేందర్‌రెడ్డి, నరేష్‌గౌడ్, హరిక్రిష్ణ పాల్గొన్నారు

హైమాస్ట్ లైట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

దేవాలయానికి విరాళం అందజేస్తున్న నర్సింగరావు దంపతులు

భగళాముఖి దేవాలయానికి విరాళం అందజేత

మెదక్, డిసెంబర్24 ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యంత శక్తిపీఠమైన శ్రీ భగళాముఖి దేవాలయాన్ని (శక్తిపీఠం) మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో నిర్మిస్తున్నారు. దేవాలయం నిర్మాణంలో భాగంగా హైదరాబాద్ శివారులోని కొంపల్లి వాస్తవ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త బోళ్ల నర్సింగరావు దంపతులు సంకల్పించిన శ్రీ భగళాముకి అమ్మవారి గర్భాలయం నిర్మాణం నిమిత్తమై 55 లక్షల రూపాలయ విరాళాన్ని శక్తిపీఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మకు శనివారం అందజేయడం జరిగింది. స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుపనతకు మిత్రుడైన బోళ్ల నర్సింగరావు దంపతులు ఇటీవల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వమించి విరాళాన్ని ఇస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. భారీ విరాళాన్ని అందజేసిన బోళ్ల నర్సింగరావు కుటుంబానికి శ్రీ భగళాముఖి అమ్మవారి ఆశీస్సులు తప్పకుండా ఉంటాయని ఉపాసకులు వెంకటేశ్వర శర్మ ఆశీర్వదించారు. జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త ఆహ్వానం మేరకు నర్సింగరావు దంపతులు విరాళాన్ని అప్పట్లో మొదటి విడత అందజేసిన విషయం తెలిసిందే. నర్సింగరావు కుటుంబ సభ్యులను ట్రస్టు సభ్యులు మహేష్‌గుప్త, హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్, స్థానిక సర్పంచి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు అభినందించారు.

ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ప్రజాప్రతినిధుల సన్మానం

ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ప్రజాప్రతినిధుల సన్మానం

మెదక్, డిసెంబర్24 ప్రభాతవార్త: శివ్వంపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో అహర్నిషలు కృషి చేస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మండల పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు వై. రమణాగౌడ్ ఆధ్వర్యంలో ఈ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు శనివారం ఎంపీపీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని పది గ్రామ పంచాయితీలకు గాను నూతన భవనాలు మంజూరు చేయించినందుకు గాను, అదేవిధంగా మండల పరిధలోని గిరిజన తండాల అభివృద్ధికి 14 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయించినందుకు మండల పార్టీ తరపున ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసినట్లు అధ్యక్షులు రమణాగౌడ్ విలేకరులకు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మదర్‌రెడ్డి ప్రజాప్రతినిధులతో కలిసి శివ్వ పేటలో ఉన్న గోదావరి నీళ్ల సంపును పరిశీలించి వివరాలను అక్కడే ఉన్న అధికారు లను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాత్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, సర్పంచులు చంద్రకళ శ్రీశైలం యాదవ్, అనూష అశోక్‌గౌడ్, స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్, సుమలత రాజ్‌కుమార్, కన్నారం దుర్గేష్, గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, ఫణి శశాంక్‌శర్మ, బాబురావు, ఏనుగు సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వాణి రామ్మోహన్‌రెడ్డి, మర్రి సత్తిరెడ్డి, నువ్వుల దశరథ, రాంబాబు, నాయ కులు సూర్యం చౌహాన్, షేక్ అలీ, నాగేశ్వరరావు, ఎం. లక్ష్మీనర్సయ్య, జంగం వెంకటేష్, రామారం నర్సింలు, ఆంజనేయులుగౌడ్, సారా శేఖర్‌గౌడ్ ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

**నిజాంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త ఃఃః

క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

ఆపదలో ఆపద్భాందవులు ఎల్ఐసీ: ఎమ్మెల్యే

సంగారెడ్డి, డిసెంబర్ 24 ప్రభాతవార్త: ఆపదలో ఆపద్భాందవులు జీవితబీమా పనిచేస్తుందని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఖేడ్ సీనియర్ జీవిత బీమా ఏజెంట్ నర్వ పండరి 2023 వ సంవత్సరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపద సమయంలో తమ కుటుంబానికి జీవిత బీమా ఎంతో దీమాగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు జీవిత బీమా చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, కల్ఫేర్ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, ఆత్మ ఛైర్మన్ రాంసింగ్, సర్పంచ్ గోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుల బాసీద్, మాజీ సర్పంచ్ వేంకటేశం సేట్, మోహన్, శ్రీనివాస్, బ్రాహ్మం, వెంకటరాములు, బాల్‌రాజ్, అశోక్ ఉన్నారు.

పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

సంగారెడ్డి, డిసెంబర్ 24 ప్రభాతవార్త: పేదలను ఆదుకోవడమే తెరాస ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం కల్ఫేర్ మండల పరిధిలోని బాచేపల్లి గ్రామ పరిధిలోగల కల్వన్ కుంట తండా, నిజాంపేట మండలంలోని మేఘ్యానాయక్ తండాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. మండల రైతు సమన్వయ సమిత అధ్యక్షులు దుర్గారెడ్డి, ఫ్యాక్స్ ఛైర్మన్ సంగారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

అత్నూర్‌లో ఐమాస్ట్ లైట్ ప్రారంభం

అత్నూర్‌లో ఐమాస్ట్ లైట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

న్యాల్‌కల్, డిసెంబరు 24, ప్రభాతవార్త: మండలంలోని అత్నూర్ గ్రామంలో శనివారం ఎంపి బిబి పాటిల్ సహకారంతో హైమాస్ట్ లైట్‌ను ప్రారంభించారు. గ్రామంలోని బిసి కాలనీలో రాత్రిళ్లు వెలుగులు జిగేలు మనేలా, ప్రజలు చీకటితో పరేషాన్ కాకుండా ఉండేందుకు గ్రామ సర్పంచ్, గ్రామస్థుల వినతి మేరకు ఎంపి బిబి పాటిల్ 1 లక్షల రూపాయలతో హైమాక్స్ లైట్‌ను మంజూరు చేయగా శనివారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో బిసి కాలనీలో లైట్‌ను ఏర్పాటు చేసి ఎంపి బిబి పాటిల్ సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, ఎంపిపి ఉపాధ్యక్షులు మహ్మద్ గౌసోద్దిన్, మాజీ జడ్పీటిసి సభ్యులు శివాజీరావు పాటిల్, గ్రామ మాజీ సర్పంచ్ సంగ్రామ్ పాటిల్, ఉప సర్పంచ్ నీలయ్యగౌడ్, పంచాయితీ కార్యదర్శి సరైన్, రేషన్ డీలర్ అబ్దుల్ రహమాన్, వార్డు సభ్యులు ఇస్మాయిల్ పాటిల్, రమేష్, నాయకులు ఇస్మాయిల్ సాబ్, తానేవాలే మిస్లోద్దిన్, సంజీవ్‌రావు, ఖయా ముద్దీన్, నయిమోద్దిన్, రవికుమార్, వీరారెడ్డి, సయ్యాజీగౌడ్, సురేష్‌రావు, శంకర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

పడిపూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అయ్యప్పస్వాములు

ఝరాసంగం, డిసెంబరు 24, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ ఆవరణలో శనివారం అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి మహాజడి పూజా (18 మెట్ల పూజ) కార్యక్రమంతో భక్తులు పునీతులయ్యారు. ఆలయ ఆర వణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసన ప్రాంతంలో అయ్యప్ప స్వాములు మంత్రాలు వల్లిస్తూ మెట్ల పూజను వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి దీక్షపరులు భక్తి పాటలతో నృత్యాలు చేస్తూ ఆలపించిన అయ్యప్ప స్వామి పాటలు గ్రామంలో మార్మోగాయి. పూజా కార్యక్రమాలను తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు చేరుకుని పూజలను తిలకించారు. పూజా కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు, గధాస్వాములు, కన్యా స్వాములు శ్రీశైలం స్వామి, సంగన్నస్వామి, సందీప్ పాటిల్ స్వామి, హర్షవర్ధన్‌స్వామి, జగదీశ్వర్ స్వామి, కేశవ్‌సింగ్ స్వామి, నరేష్‌కుమార్‌స్వామి, గోపాల్ స్వామి, నరేందర్‌రెడ్డి స్వామి, ఓం కార్‌స్వామి, సంగమేశ్వర్‌స్వామి, అంజిరెడ్డిస్వామి, గులాబ్‌సింగ్ స్వామి, భక్తులు పాల్గొన్నారు.

కేంద్రం మరో యేడాది ఉచిత రేషన్ బియ్యం

పాడిగింపు నిర్ణయం హర్షనీయం: మార్కండేయులు

సిద్ధిపేట రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని మరో యేడాది పాటు ఉచిత రేషన్ బియ్యం సరఫరా చేస్తామని నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని బిజెపి మీడియా సెల్ జిల్లా కన్వీనర్ గోనె మార్కండేయులు అన్నారు. శనివారం అయన సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర కేబినెట్ కీల నిర్ణయం తీసుకుని 2023 డిసెంబర్ వరకు ఉచిత రేషన్ అమలు చేయాలని నిర్ణయించదని తెలిపారు. కరోనా క్లిష్ట సమయంలో ప్రారంభించిన ఈ పథకం నేటీ వరకు కొనసాగించడం వలన నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఉచితంగా మనిషికి 5 కిలలో వరకు బియ్యం అందజేయనున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో దేశంలో 81,35 కోట్ల మందికి లబ్ది చేకూరుతుందన్నారు. 2020లో కోవిడ్ మొదటి దశలో కేంద్రం ఈ ఉచిత రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభించి ప్రపంచ దేశాల మన్ననలు పొందిందన్నారు. మరో యేడాది ఉచిత బియ్యం పథకాన్ని పొడిగించి పేదలకు కేంద్రం బాసటగా నిలవడం పట్ల అయన సంతోషం వ్యక్తం చేశారు.

హాస్‌బ్రో మోనోపాలీ గేమ్‌లు తెలుగులో లాంచ్

ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ గ్లోబల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ కంపెనీగా పేరుతెచ్చుకున్న హాస్‌ట్రో తన క్లాసిక్ గేములైన మోనోపాలీ గేమ్ ఆఫ్ లైఫ్ మోనోపాలీ డీల్ కార్డ్ గేమ్‌లను ఇప్పుడు తెలుగులో లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఇకనుంచి ఈ గేమ్ అభిమానులు పిల్లలు కుటుంబ సభ్యులు ఇప్పుడు వీటిని తెలుగులో ఆస్వాదించవచ్చు. మోనో పాలీ డీల్‌కార్డ్ హిందీ, తమిళ వెర్షన్‌ను ప్రారంభించిన తరువాత హాస్ బ్రోఇండియాకు ఇది మరో మైలురాయిగా చెప్పవచ్చు.

ఎమ్మెల్యేకు పూల బొకేనే అందచేస్తున్న విద్యుత్ శాఖ ఏడి లక్ష్మీనారాయణ

ఎమ్మెల్యేకు అధికారులు క్రిస్మస్ శుభాకాంక్షలు

సంగారెడ్డి, డిసెంబరు 24, ప్రభాతవార్త: ఆదివారం ఘనంగా జరుపుకునే క్రిస్మస్ పండగను పురష్కరించుకుని శనివారం ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు పూల బొకేలు అందిస్తూ క్రిస్మిస్ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం విద్యుత్ శాఖ అధికారులు క్రిస్మిస్ కేక్‌ను కట్ చేసి ఎమ్మెల్య నోటిని తీపి చేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎఇ డి లక్ష్మినారాయణ, ఏడిలు మధుసూధన్, అప్పల్‌నాయుడు, సబ్ ఇంజనీర్ ప్రవీణ్, ఏఇలు నాగరాజు, సతీష్, ముఖీద్, జగదీశ్వర్, అబ్దుల్లా, హబీబ్, అశ్విని, ప్రవీణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మిస్ పండగను పురష్కరించుకుని ముందస్తుగా శనివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో పట్టణంలోని పస్తాపూర్‌లోని ఆర్టీఏ కార్యాలయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జయప్రకాశ్‌రెడ్డి పూల బొకేను అందచేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ రాజేశ్ తదితరులు ఉన్నారు.

క్రీడలతోనే శారీకర,మానసిక ప్రశాంతత

మెదక్,డిసెంబర్ 24,ప్రభాతవార్త:

ఉద్యోగులు పని ఒత్తిడిని అధిగమించడానికి మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా విశేశరీతిలో సేవలు అందించడానికి క్రీడలు దోహదపడుతాయని ఎస్ఐ సుభాష్‌గౌడ్ అన్నారు.శనివారం మండల పరిధి ఎమ్ఎస్ఎన్ పరిశ్రమలో నిర్వహించిన 2కే రన్‌ను ఎస్ఐ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యజమాన్యం ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తే పని ఒత్తిడి నుండి ఉపశమనం దొరుకుతుందన్నారు. ప్రతి రోజు దైనందిన జీవనంలో కొంత సమయంలో ఏదో ఒక క్రీడను సాధన చేయాలన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు విధుల్లోనూ చురుగ్గా ఉంటారని అన్నారు. అనంతరం 2కే రన్‌లో విజేతలుగా నిలిచిన పరిశ్రమ ఉద్యోగులు శ్రీకాంత్, అనిల్, మానస, శ్రావణీలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఎమ్ఎస్ఎన్ పరిశ్రమ జనరల్ మేనేజర్ రామ్ చంద్రారెడ్డి, పరిశ్రమ ప్రతినిధులు వెంకటేష్, శిరిష్‌రెడ్డి, మోహన్, సర్పంచి శ్రీలత పాల్గొన్నారు.

భాజాపాతోనే అభివృద్ధి : వీణ

మెదక్,డిసెంబర్ 24,ప్రభాతవార్త: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేవలం భాజాపాతోనే సాధ్యం అని భాజాపా జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు వీణ అన్నారు. శనివారం చిన్నశంకరంపేట పట్టణంలో నిర్వహించిన మహిళా మోర్చా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందని, అలాగే రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బిజెపి ప్రభుత్వం రావాలని అన్నారు. మోది ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తిసుకెళ్లి వివరించాలని ఆమె సూచించారు. రాష్ట్రంలోని ప్రజలు బిఆర్ఎస్ పాలనతో విసిగిపోయారని, రానున్న ఎన్నికల్లో భాజాపా అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. భాజాపా మండల అధ్యక్షులు పోగుల రాజు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మంజుల, శివలక్ష్మీ, సినియర్ నాయకులు నర్సింలు,ఆకుల రాజు, మధు, శ్రీను, బాలమణి, ప్రమీల, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

చెరువులు కుంటలు వాగుల జోలికి వస్తే చట్టపరమైన కఠిన చర్యలు : ఇరిగేషన్ ఏఈ

పెద్దవాగులో అక్రమార్కులు పోసిన మట్టి తొలగింపు

జిన్నారం, డిసెంబర్ 24, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రామేశ్వరం బండ గ్రామ పరిధిలోని పెద్దవాగులో ఇటీవలే కొందరు అక్రమార్కులు మట్టితో కూడిచే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో వారిని అడ్డుకొని పూడ్చివేతకు వినియోగించిన వాహనాలపై ఇరిగేషన్ ఏఈ ప్రసాద్ కేసులను నమోదు చేయించారు. అనంతరం శనివారం నాడు పెద్దవాగను ఇరిగేషన్ సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. అక్రమార్కులు పోసిన మట్టిన జెసిబిలు, ట్రాక్టర్ల సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ ప్రసాద్ మాట్లాడుతూ చెరువులు, కుంటలు, వాగుల జోలికి వస్తే ఎంతటి వారైనా ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు. ఇలాంటి వారిపై క్రిమినల్ కేసులను సైతం నమోదు చేయిస్తామని హెచ్చరించారు.

ప్రమాదాలు నివారించడానికి అప్రమత్తత అవసరం

కర్మాగారాల జిల్లా అధికారి లక్ష్మి కుమారి

మెదక్,డిసెంబర్ 24,ప్రభాతవార్త: ప్రమాదాలు ఎప్పుడు సంభవిస్తాయో చెప్పలేం అని,పరిశ్రమలలో పనిచేసే కార్మికులు హెల్మెట్‌లు ధరించాలని, బద్రత ప్రమాణాలు పాటిస్తూ పనులను నిర్వహించాలని కర్మాగారముల జిల్లా అధికారి లక్ష్మీ కుమారి సూచించారు. శనివారం చిన్నశంకరంపేట పట్టణంలో ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులు తిసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్డీఆర్ఎఫ్ (జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం) సిబ్బంది కలిసి మాక్‌డ్రిల్ నిర్వహించారు. విపత్తులు, ప్రమా దాలు జరిగినప్పుడు తిసుకోవాల్సిన బద్రతా ప్రమాణాలు, గాయపడిన బాధితులను వైద్యశాలకు పంపించడం, ప్రథమ చికిత్స ఎలా చేయాలి వంటి వాటిని నిర్వహించి రాధా స్టీల్ పరిశ్రమ కార్మికులకు చేసి చూపించారు. విపత్తు సమయంలో ఎలా జాగ్రత్తలు తిసుకోవాలో అవగాహన పెంపోందించుకోవాలని తెలిపారు. రాధ స్టీల్ పరిశ్రమలో చేసిన మాక్ డ్రిల్ మొత్తాన్ని విడియో చిత్రికరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ సిఐ గోపాల్ మీనా, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి అమర్‌నాథ్‌గౌడ్, తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఎస్ఐ సుభాష్‌గౌడ్, రాధ స్టీల్ పరిశ్రమ మేనేజర్ ప్రతాప్ కుమార్ గుప్తా, కార్మికులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక, డిసెంబర్ 24, ప్రభాత వార్త: నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు మెదక్ ఎంపి, సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి క్రిస్మస్ పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ భావాన్ని, సేవాతత్పరతను, క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని తెలిపారు. ఆనందోత్సాహాలతో ఈ సర్వదినాన్ని వేడుకగా జరుపుకోవాలని కోరారు. పేద క్రైస్తవులకు తెలంగాణ ప్రభుత్వం కానుకగా బట్టలను అందించడం జరిగిందన్నారు. యేసు ప్రభువు దీవెనలతో సిఎం కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశ స్థాయిలలో అమలు అయ్యేలా బిఆర్ఎస్ పార్టీని దేశంలో గుణాత్మక మార్పులు తెచ్చేలా ఆశీర్వదాలు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ సర్వదినాన్ని కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో వేడుకగా జరుపుకోవాలని కోరారు.

నడిరోడ్డుపైనే మహిళ ప్రసవం

మగబిడ్డకు జన్మనిచ్చిన మహిళ.. తల్లి, బిడ్డా క్షేమం

రామచంద్రపురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త: 65వ జాతీయ రహదారిపైన నడుచుకుంటూ వెళ్తున్న మహిళకు ఒక్కసారిగా పురిటి నొప్పులు రావడంతో, నడిరోడ్డుపైననే ప్రసవం జరిగింది. ఈ సంఘటన శనివారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణం జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకాసం మహరాష్ట్రకు చెందిన భబిత సంచార జీవనం సాగిస్తూ, పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలోని కళాశాల వద్ద నివాసం ఉంటుంది. రామచంద్రాపురం నుండి పటాన్‌చెరు వైపు రోడ్డు నుండి నడుచుకుంటూ వెళ్తుండగా మహిళకు ఒక్కసారిగా పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో ఆమె రోడ్డుపైనే ఉండిపోవాల్సిన వచ్చింది. నడిరోడ్డుపై కాసేపు గర్భిణీ నరకయాతన అనుభవించింది. స్థానికులు మహిళ చుట్టూ అట్టముక్కలు పెట్టి ఆమెకు ప్రసవం చేశారు. తీవ్ర ఇబ్బంది పడిన అనంతరం మహిళ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవించిన మహిళ, బాబుని పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి ఆటోలో స్థానికులు తరలించారు. అయితే తల్లిబిడ్డలు ఇద్దరు క్షేమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. ప్రసవించిన మహిళ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లతో చూయించుకొని వారి యొక్క నివాసానికి వెళ్లిపోయారు.

ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్‌తో క్రోమా ప్రచారం

ఈ సంవత్సరాన్ని మరింత ఉత్సాహంగా క్రోమా యొక్క ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ న్యూఇయర్‌సేల్ వద్ద ముగించండి.భారతదేశంలో మొట్టమొదటి నమ్మకమైన ఓమ్నీ ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్ టాటా గ్రూప్‌కు చెందిన క్రోమాఇప్పుడు అత్యంత ఉత్సాహపూరితమైన ఆఫర్లను గాడ్జెట్స్ మరియు అప్లయెన్స్‌పై అందిస్తుంది. ఈ ఆఫర్లు ల్యాప్‌ట్యాప్‌లు మొబైల్ ఫోన్లు హోమ్ అప్లయెన్సస్ టీవీలు మరెన్నో వా టిపై లభిస్తాయి. వినియో గదారుల షాపింగ్ కలలను ఇవి సాకారం చేస్తాయి.ఈ సేల్ స్టార్లతో పాటుగా క్రోమాడాట్ కామ్‌పై అత్యుత్తమ హాలీడే సీజన్‌గా చెప్పవచ్చు. జనవరి 2వ తేదీవరకులభ్యమవుతాయి.

చర్చికి సౌండ్ సిస్టం బహుకరించిన ఎంపీపీ

సంగారెడ్డి, డిసెంబర్ 24, ప్రభాతవార్త: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మునిపల్లి మండలంలోని క్రైస్తవ సోదరి, సోదరిమణులకు మునిపల్లి మండల ఎంపీపీ గౌడిగామ శైలజశివశంకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ ఎలక్షన్ లో ఇచ్చిన మాట ప్రకారం మొక్దుంపల్లి గ్రామంలోని చర్చికి సౌండ్ సిస్టం, స్పీకర్‌లు శనివారం నాడు బహుకరించడం జరిగింది. ఈ క్రిస్మస్ పర్వదినాన్ని క్రైస్తవులందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్ సంగమేశ్వర్, గ్రామశాఖ అధ్యక్షులు జంషద్ పటేల్, వార్డు మెంబర్ శాంతయ్య, ప్రభు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

రామచంద్రపురం, డిసెంబర్ 24, ప్రభాతవార్త: క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపా ల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేట్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్పొరేటర్ పుష్పనగేష్, టిఆర్ఎసన పార్టీ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐలేష్, టిఆర్ఎస్పీ జిల్లా కో-ఆర్డినేటర్ కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉరుకోం

బిజెపి నాయకులు వేణుగోపాల్

సిద్ధిపేట రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త : సిద్ధిపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన బిఆర్ఎస్ మహా ధర్నా కార్యక్రమంలో మెదక్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై ఇష్టానుసారంగా అర్థం, పర్థం లేకుండా అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదని బిజెపి నాయకులు కొత్తపల్లి వేణుగోపాల్ మండిపడ్డారు. శనివారం అయన సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డికి దమ్ముంటే మీ స్వంత గ్రామంలో సర్పంచ్‌గా పోటీ చేయాలని డిమాండ్ చేశారు. దుబ్బాక ఉప ఎన్నికలో నీ స్వంత గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి మెజార్టీ రాలేదని ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై మాట్లాడే కనీస అర్హత నీకు లేదన్నారు. సిద్దిపేటలో బిఆర్ఎస్ కౌన్సిలర్ చేత రాజీనామా చేయించు రఘునందన్‌రావు కాదు నేను పోటీ చేస్తా ఎవరి దమ్ము ఎంతో తేల్చుకుందామన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోని ఎంపి నిరంతరం నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయంగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై అనుచిత వ్యాఖ్యాలు చేస్తే చూస్తూ ఉరుకోమన్నారు. నీ పార్టీలోని ప్రజాప్రతినిధులను, నాయకులను గుర్తు పట్టని నీవు రఘునందన్ రావుపై మాట్లాడే కనీస నైతిక హక్కు లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి దుబ్బాక నియోజకవర్గం ప్రజలు బిఆర్ఎస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు.

గ్రామపంచాయతీ ఆధీనంలో రేణుక ఎల్లమ్మ ఆలయం

అల్లాదుర్గం, డిసెంబర్ 24, ప్రభాతవార్త:

మెదక్ జిల్లా మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం ఎట్టకేలకు దేవాదయశాఖలో విలీనం చేసేందుకు గ్రామస్థులు, సర్పంచ్ ఆధ్వర్యంలో ఒక ఒప్పందాన్ని కుదుర్చారు. శనివారం నాడు రేణుక ఎల్లమ్మ దేవాలయానికి సంబంధించిన సమస్యలపై గ్రామసర్పంచ్ అంజి యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, పూజరుల మధ్య సమావేశం నిర్వహించారు. గతంలో ఈ దేవాలయాన్ని దేవాదాయశాఖలో కలపాలని స్థానిక ప్రజలు సమావేశమై మంత్రి హరీష్ రావు ద్వారా దేవాదాయశాఖ మంత్రికి వినతిపత్రం అందజేయడం జరిగింది. దీంతో పూజారులు దేవాదాయశాఖలో విలీనం కాకుండా కోర్టునుండి స్టే ఆర్డర్ తీసుకువచ్చారు. దీంతో ఆగ్రహించిన స్థానిక ప్రజలు శనివారం నాడు సర్పంచ్ అంజి యాదవ్ ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్దకు చేరుకొని అక్కడ పూజారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాలయంనకు సంబంధించి పూజారులు దాఖాలు చేసిన కేసును వెనక్కితీసుకోవాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఆలయానికి సంబం ధించిన 16 ఎకరాల భూమిని దేవాలయం పేరిట మార్చలని అన్నారు. గ్రామప్రజలు ఎవరైన సరే ఈ ఆలయం వద్ద దుకాణాలను ఏర్పాటు చేసుకోవచ్చని, దేవాలయంలో ఉన్న హుండీని గ్రామపంచాయతీ తరుపున ఏర్పాటు చేయాలని, నూతన ఆర్థిక సంవత్సరం నుండి దేవాలయ సత్రం, ఆర్థిక లావాదేవీలను గ్రామపంచాయతీ పూజరులచే జత కలిపి నూతన బ్యాంక్ ఖాతాను తెరిచి అందులో డబ్బులను జమచేయాలని ఒప్పదం కుదుర్చారు. గ్రామ పంచాయతీ పరిధిలోగల భూలక్ష్మిఅమ్మవారి గుడివద్ద చిన్న టోల్‌గేట్ ఏర్పాటు చేసి టికెట్ కూడా ఇవ్వాలని గ్రామపెద్ద సమక్షంలో నిర్ణయాలు తీసుకొని ఒప్పద పత్రం లిఖిత పూర్వకంగా అమలు చేయడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజరి పరుశురాం, శంకర్, తులసీదాస్, కాలరాములు, డి లక్ష్మయ్య, కుర్మ విఠల్, ఎన్ దుర్గయ్య, టి వీరా గౌడ్, టి మధు గౌడ్, అపాజిపల్లి పెంటయ్య, జి రవికుమార్, ఎస్ బేతయ్య, జి కిష్టయ్య, ఎ రాజు, ఎ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో అవగాహన

కంగ్టి, డిసెంబర్ 24, ప్రభాతవార్త: కంగ్టి మండల పరిధిలోని నాగూర్ (కె), నాగూర్ (బి) గ్రామాలలో శనివారం నాడు సాంస్కృతిక సారథి కళాకారులు సంగారెడ్డి జిల్లా డిపిఆర్‌వో ఆధ్వర్యంలో మండలంలో కార్యాక్రమం చేపట్టారు. కళాకారులు గ్రామాలలో తడి చెత్త, పొడి చెత్తపై ప్రజలకు రెండు వేరువేరుగా చేసి కంపోస్ట్ చేసుకోవాలని వాటివల్ల కలిగే అనార్థాల గురించి ఆట, పాటలతో క్లుప్తంగా వివరించారు. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రానికి మూడు సంవత్సరాలు గల పిల్లలకు తప్పకుండా పంపించాలని, ప్రభుత్వం కల్పించే పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు ఇవ్వాలని కళాకారులు తెలిపారు. పిల్లలకు టీకాలు తప్పకుండ వేయించుకోవాలని, అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రిల్లో ప్రసవాలు జరిగేటట్టు చూడాలని, 18 సంవత్సరాలు నిండిన తరువాతనే ఆడపిల్లలకు వివాహాలు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. తక్కువ వయస్సులో ఆడపిల్లలకు వివాహాలు జరిపితే అనార్థలకు గురౌతున్నారు. పుట్టబొయే పిల్లలకు, తల్లికి అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని వారు వివరించారు. ప్రతి ఆడ, మగ పిల్లలు 14 సంవత్సరాల వరకు తప్పనిసరిగా బడిలోనే ఉండాలని వారు ప్రజలకు ఆట, పాటలతో ఆర్థమయ్యే విధంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు శేఖర్ గౌడ్, నాగరాజు, ఆగమయ్య, మదన్‌సింగ్, రవీందర్, భవాని, శశిప్రియ, సాయిలు, రాజు, నాగూర్ (కె) గ్రామసర్పంచ్ చాతురే నీలమ్మఈరప్ప, ఉపసర్పంచ్ అశోక్, నాగూర్ (బి) సర్పంచ్ రాజు పాటిల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సతీష్ రెడ్డి పరామర్శి

దుబ్బాక, డిసెంబర్ 24, ప్రభాత వార్త: దుబ్బాక మండలం పరిధిలోని రఘోత్తంపల్లి ఎంపిటిసి బోలబొయిన లక్ష్మి, బిఆర్ఎస్ నాయకుడు పోలబొయిన నారాగౌడ్ తల్లి అగమ్మ, అలాగే రాజక్కపేట గ్రామానికి చెందిన దుబ్బాక నియోజకవర్గ టివి9 రిపోర్టర్ యాదగిరి కుమారుడు సాయిలు ఇటీవలే వివిధ కారణాలతో మృతి చెందగా ఇట్టి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సోలిపేట సతీష్ రెడ్డి శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి సోలిపేట కుటుంబం తోడు నీడగా ఉంటుందన్నారు. వీరి వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానాల శ్రీనివాస్, డిసిసిడి ఉమ్మడి జిల్లా డైరెక్టర్ బక్కి వ